# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

ఫిబ్రవరి 15, 2013

## బీజేపి జాతీయ సంవాద్దాత, ఎం.పి., శ్రీ ప్రకాష్ జవదేకర్ గారి పత్రికా ప్రకటన

***రూ.*** *3,500* ***కోట్ల*** *12 AW101* ***హెలికాప్టర్ల కొనుగోలు లావాదేవీలలో ముడుపులు చెల్లించిన విషయంలో కోర్టు పర్యవేక్షణలో, నిర్ణీత సమయంలో జరిగే సి.బి.ఐ. విచారణను వెంటనే ఆదేశించాలని బీజేపి కోరుతున్నది. అది ఎందుకంటే, యు.పి.ఎ. పాలనలో కోర్టు పర్యవేక్షణ లేకుండా ఎటువంటి సి.బి.ఐ. విచారణవలనైనా ఫలితం దక్కదు.*** ఇతర పెద్ద కుంబకోణాలైన 2జి విషయంలో ప్రజావత్తిది వలన సి.బి.ఐ. విచారణను ఆదేశించినప్పటికీ, విచారణ జరగడం చాల ఆలస్యం అయ్యింది. సుప్రీం కోర్టు దానంతటదే 2జి కుంబకోణాన్ని పర్యవేక్షించడం మొదలు పెట్టిన తరువాతనే, ఫలితాలు దక్కాయి, అప్పటివరకు అది నత్తనడక నడిచింది.

ఈ అతిపెద్ద గౌరవస్తులకోసం కొనుగోలు లావాదేవీలలో ముడుపులు చెల్లించారని ఇటాలి, భారత పత్రికల్లో విరివిగా గత సంవత్సర కాలంగా ప్రచురిస్తూ ఉన్నప్పటికీ ప్రభుత్వం దానిలో విచారణకు ఆదేశించడానికి వేనుకాడుతున్నదని బీజేపి ఆరోపిస్తున్నది. ఇటాలి ప్రభుత్వం అప్పటినుండే ఆ ఆరోపణల్లోకి విచారణను ఆదేశించగా, భారత ప్రభుత్వం అటువంటి విచారణకు ఇంకా ససేమిరా అంటున్నది. నిజానికి కొన్ని వార్తల ప్రకారం, ప్రభుత్వం యొక్క అంతరంగిక విచారణ ద్వారా ఈ లావాదేవీలలో ఎటువంటి అవకతవకా జరగలేదని తేల్చడానికి ప్రయత్నాలు జరుగుతన్నాయని తెలుస్తున్నది. **ఆ విచారణలో ఏ అవకతవకా జరగకుండా చూడడంకొరకు, రక్షణ మంత్రిత్వ శాఖ తలపెట్టిన అంతరంగిక విచారణ వివరాలు, ప్రభుత్వం తుది నిర్ణయానికి ఏ ఆధారంగా వచ్చిందన్న విషయాలను బహిరంగం చేయాలని బీజేపి డిమాండు చేస్తున్నది.**

**ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, డిసెంబరు** 12, 2012 **నాడు రాజ్య సభలో నా ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వం అటువంటి అంతరంగిక విచారణ జరుపుతున్న విషయాన్ని ప్రస్తావించనే లేదు.** ఆ జవాబులో ప్రభుత్వం నిస్సహాయతను మాత్రం ఇలా ప్రదర్శించారు, ప్రభుత్వానికి ఈ విషయంలో ఎటువంటి సమాచారమూ లేనందున, ఈ విషయంలోకి భారత సంస్థలద్వారా ఎటువంటి విచారణా తలపెట్టలేదు. కానీ ప్రభుత్వం ఇటలీ ప్రభ్యుత్వం నుండి అధికారిక సమాచారం అందకుండానే, అందిన సమాచారాన్ని దృష్టిలో ఉంచుకొని విచారణను ఆదేశించవచ్చు.

హాస్చ్కే, అతని సహచరులు గేరోసాల మధ్య జరిగిన సంభాషణ టేపు రూపంలో నాలుగు నెలలుగా బహిరంగంగా అందుబాటులో ఉన్నది. కానీ భారత ప్రభుత్వం దానిని గుర్తించడానికి కూడా సిద్ధంగా లేదు.

ప్రభుత్వం ఈ అవినీతి లావాదేవీలను విచారించడానికి సిద్ధంగా లేనందున ఫిన్మెక్కానికా యొక్క భారత వ్యవహారాల నిర్వహణాధికారి శ్రీ గిరసోలె, ఈ విషయంలో మంచి సాక్షిగా ఉపయోగపడగలిగిన వారు, మన దేశాన్ని విడిచి వెళ్ళగలిగారు.

తమ తప్పిదాలను ఒప్పుకోవడం పోయి, రక్షణ మంత్రిత్వ శాఖ టెక్నికల్ విషయాలను ప్రస్తావిస్తూ ఎన్.డి.ఎ. ని ఈ విషయంలోకి లాగాలని ప్రయత్నిస్తున్నది. ఇది టెక్నికల్ విషయాలకు సంబంధించిన విషయం కాదు, కానీ అవినీతి, ముడుపులు, ఆ విషయాల్లోకి ప్రభుత్వం సమయానుగుణంగా విచారణను అదేశించక పోవడం అసలైన అంశాలు.

కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలోకి పీకదాకా మునిగిఉన్నది. కామన్ వెల్త్ గేమ్స్, 2జి, బొగ్గు, బకాయిల రద్దు, మరెన్నో కుంబ కోణాలు యు.పి.ఎ. ప్రభుత్వ అవినీతికి చిహ్నాలుగా మారాయి.

ఈ అతి పెద్ద గౌరవస్తులకోసం కొనుగోలు చేసిన హెలికాప్టర్ల కుంబకోణం విషయంలో ప్రజలను చింతకి గురిచేస్తున్న ప్రశ్నలకు ప్రభుత్వం జవాబివ్వాలి.

***1.*** ఈ హెలికాప్టర్ల కొనుగోల ఒప్పందంపై ఎవరు సంతకం చేసారు?

***2.*** ఎవరికీ ముడుపులు దక్కాయి?

3. ఇటలీ చార్జిషీట్ లో రెండు ప్రదేశాలలో ఒక కుటుంబానికి 28 మిలియన్ల యూరోల ముడుపులు చెల్లించినట్టు పేర్కొన్నారు. ఈ కుటుంబం ఎవరిదని, దేశ ప్రజలు తెలుసుకోవాలని అనుకొంటున్నారు.

4. హాస్చ్కే కి, ఏమార్ ఎం.జి.ఎఫ్. కి గల సంబంధం ఏమిటి?

5. ఐ.డి.ఎస్. ఇండియా అనే సంస్థకి, హెలికాప్టర్ల కుంబకొణానికీ గల సంబంధం ఏమిటి?

6. ఈ హెలికాప్టర్ల కుంబకోణం విషయంలో ప్రభుత్వం లెటర్ రోగేటోరి ఏమైనా విడుదల చేసిందా?

**(ఒ.పి. కోహ్లి)**

కేంద్ర కార్యాలయ అధికారి